
www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక



## తెలంగాణ జిల్లాలు



# డీసీసీ పీఠంపై ఆశావహుల ఉత్కంఠ



### ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గానికే దక్కుతుందని ప్రచారం..

### చిన్నారెడ్డి అనుకున్న వారికే వస్తుందని చర్చ..?



### తెరపైకి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్న మరో నాయకుడి పేరు..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ఎన్నికపై కాంగ్రెస్ లోనే కాదు రాజకీయ వర్గాల్లో కూడా ఉత్కంఠ రేపుతోంది. వేసవి కాలం ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడంతో వనపర్తి డిసిసి పీఠంపై ప్రాధాన్యత పెరిగింది. మునిసిపాలిటీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ లు వివిధ స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా డీసీసీ అధ్యక్షులే అధికారికంగా బి ఫామ్స్ ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఎమ్మెల్యే మేఘారెడ్డి తనకు అనుకూలమైన వ్యక్తికి డిసిసి పీఠం మిగతా 2లో..

# రాయపర్తిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్



- కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు
- కండువు కప్పి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–మార్చి 27:

మాజీ టీపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై రాయపర్తి మండలంలోని సుమారు 30 కుటుంబాల బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకీ కండువా కప్పుకున్నారు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వీరందరికి ఎల్లప్పుడు ఎల్లవేళలా ఎలాంటి సమస్య వచ్చిన నేనున్నాను కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని అన్నారు. పార్టీలో చేరిన మిగతా 2లో..



# డిసిసి పీఠంపై ఆశావహుల ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి..)

కట్టబెట్టాలని గత కొన్ని నెలలుగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే వర్గం ప్రతిపాదిస్తున్న నాయకుడి పేరు ప్రాచుర్యంలోకి రావడంతో చిన్నారెడ్డి కూడా తనకు అనుకూలమైన వ్యక్తిని ఎంపిక చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. మేఘా రెడ్డి గెలుపుకు పని చేశాడనే ఒక కారణం తప్పితే పదేళ్లలో రెండు మూడు పార్టీలు మారాడని పార్టీలో క్రియాశీలకంగా ఎప్పుడు పని చేయలేదనే వాదనను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గీయులు వినిపిస్తున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల ప్రతిపాదిత నాయకుల్లో ఎవరికి డీసీసీ దక్కుతుందనేది కాంగ్రెస్ లో విస్తృత చర్చకు దారితీస్తోంది. ఇప్పటివరకు మేఘారెడ్డి తీసుకున్న నిర్ణయాల్లో ఎక్కడా ఫెయిల్యూర్ కాలేదని, డిసిసి లోను అదే జరుగుతుందని




ఎమ్మెల్యే వర్గీయులు చెబుతుండగా నిజాయితీగా పేరున్న చిన్నారెడ్డి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా నిజాయితీపరురాలిగా పేరు ఉండటంతో చిన్నారెడ్డి మాటే నెగ్గుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### తెరపైకి పాత నాయకుడి కొత్త పేరు

గత ఆరు నెలలుగా డీసీసీ పీఠంపై కాంగ్రెస్‌లో చర్చ జరుగుతున్నా ఇప్పటివరకు వినిపించని పేరు తెరపైకి వస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడికి డిసిసి పీఠాన్ని అప్పగించడం ద్వారా చిన్నారెడ్డి, మేఘారెడ్డి వర్గీయులకు చెక్ పెట్టినట్లవుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడికి డిసిసి పదవి దక్కితే వనపర్తి లో ముగ్గురికి ముగ్గురే అన్నట్లుగా రాజకీయ వ్యవహారం కాంగ్రెస్ లో రసవత్తరంగా మారే అవకాశం ఉంది. తెరపైకి వచ్చిన కొత్త డీసీసీ అభ్యర్థి పేరును కాంగ్రెస్ పార్టీ పరిశీలనలో, ప్రభుత్వ పెద్దల్లో, అంతర్గత చర్చల్లో అవగాహనకు వచ్చినట్లు అంతటా చర్చించుకుంటున్నారు.



# రాయపర్తిలో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

(మొదటిపేజీ తరువాయి..)

మహమ్మద్ రజియా బేగం, మహబూబా, నైమా రేష్మ నూరున్ సక్రుణ్, జయ బుల్ నసీమా,రజియా యాకూబ్ పాషా జహీర్ హైమద్ రఫీ ఎస్కే పాషా యాకుబ్ పాషా చాంద్ పాషా అబ్దుల్ సర్వర్ వున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు మండల అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు యుత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్‌కు ఘనంగా వీడ్కోలు

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 27:

గురువారం తొర్రూరు మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న తండాల చంద్ర ప్రకాష్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్- శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ తన సర్వీస్‌లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం చంద్ర ప్రకాష్- శోభారాణి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, సంపత్, రవీందర్, తస్లీమా మహేందర్, ఆంజనేయులు, పిడి రాజు, రవి, మౌనిక, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడియోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 27:

గురువారం తొర్రూరు.మండలం కేంద్రం లోనీ చీకటాయపాలెం.గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ పని కల్పించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు కూలీలకు కనీస వేతనం కింద 600



రూపాయలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 600 రూపాయలు చెల్లించాలని. ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి వాసు తండా అశోకు అబ్బాస్ తండా లింగయ్య అంజయ్య సప్న మమత పద్మ రమ కోమలత మనోహర తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు

## కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 27:



మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామంలో వంగూరి రామచంద్రయ్య అనే వ్యక్తి దగ్గర గొర్ల కాపరిగా ఉన్న బాలుడు కనపడడం లేదని బాలుడి తండ్రి బంగారయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. గోపాల్పేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన కావలి వేణు ( 15) యువకుడు మూడు నెలల క్రితం రామచంద్రయ్య దగ్గర గొర్రెల కాపరిగా జీతం కుదిరి బుధవారం బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 27:

వనపర్తి పట్టణానికి చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు అందజేసినట్లు 23వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంట్ల రవీందర్ యాదవ్ తెలిపారు. 23వ వార్డుకు చెందిన శివతేజకు 60000, ముద్దంగుల లక్ష్మి కి 60 వేల చొప్పున రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం మంజూరైన చెక్కులను చిన్నారెడ్డి నివాసంలో అందజేశారు. చెక్కులు మంజూరు చేయించిన చిన్నారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్లా, విజయ్ బాబు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో యూనియన్ బ్యాంక్ సేవలు

### -కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులమీదుగా నేడు ప్రారంభం




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఒకటవ గదిలో నేటి నుంచి యూనియన్ బ్యాంక్ కార్యాలయ, ఏటీఎం సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయని లీడ్ బ్యాంక్ అదనపు జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐడిఓసి బ్రాంచ్ మేనేజర్ సతీష్ లు తెలిపారు. సమీకృత కలెక్టరేట్ లో 56 శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఇలా వందలాదిమంది విధులు నిర్వర్తిస్తున్నారు. దీనికి తోడు వనపర్తి పట్టణం నుంచి, వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యల పరిష్కారానికి ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి పోతుంటారు. ఈ సమయంలో ఏదైనా అవసరాల నిమిత్తం డబ్బులు డ్రా చేయడం కానీ, డిపాజిట్ చేయడం కానీ ఇతరులకు ట్రాన్స్ఫర్ చేసే క్రమంలో ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం పలు ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉన్నా కొన్ని సందర్భాల్లో నేరుగా బ్యాంకులను సంప్రదించే సేవలను పొందే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు ప్రజలు కూడా బ్యాంకు సేవల అవసరం నిమిత్తం కలెక్టరేట్ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వనపర్తి పట్టణానికి వచ్చి పోతుంటారు. ఈ దశలో సమయం వృధా కావడంతో పాటుగా రవాణా భారం, ఎండల తీవ్రత, బ్యాంకుల్లో రద్దీ కారణంగా సత్వర సేవలు పొంది అవకాశం లేక ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఈ పరిస్థితులను అధ్యయనం చేసిన యూనియన్ బ్యాంక్ అధికారులు కలెక్టరేట్ లో యూనియన్ బ్యాంక్ సేవలు, ఏటీఎం సేవలు అందుబాటులోకి తేవాలని భావించారు. ఈ బ్యాంకు ద్వారా కలెక్టరేట్ లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టరేట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రజలకు పట్టణానికి చెందిన పలువురు ఐడిఓసి కి వచ్చే సమయంలో సేవలు పొందే అవకాశం ఉంటుంది. వనపర్తి కలెక్టరేట్ లో తొలిసారిగా యూనియన్ బ్యాంక్ ద్వారానే సేవలు అందం ఉండడంతో నేడు కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ లు బ్యాంకు సేవలను అధికారికంగా ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ, లీడ్ బ్యాంకు వనపర్తి మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే లు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.



## అభివృద్ధి పనులపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులపై గురువారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శాసనసభలో తన గళాన్ని విప్పారు. పెద్దమందడి మండలంలోని వీరాయిపల్లిలో వేరుశనగ పరిశోధన కేంద్రానికి స్థలం కేటాయించడం జరిగిందని అధికారులు వెంటనే పరిశీలించాలని సభ దృష్టికి తెచ్చారు. రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు నూతన పోలీసు స్టేషన్ భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అన్ని అంశాలకు సంబంధిత మంత్రులు వెంటనే స్పందిస్తూ మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





## మొసలి పట్టివేత

### -కృష్ణ సాగర్ ను అభినందించిన మత్స్యకారులు

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గురువారం భారీ మొసలిని బంధించినట్లు సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ తెలిపారు. పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు భారీ మొసలి కంటపడదడంతో వెంటనే అప్రమత్తమైన వారు వనపర్తి లోని కృష్ణసాగర్ కు ఫోన్ చేసి వివరించారు. ఆయన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోలీస్, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి వారి సమక్షంలోనే మొసలిని బంధించి కృష్ణా పరివాహక ప్రాంతంలో వదిలిపెట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అధికారి నరేష్ కుమార్ తో కలిసి కృష్ణ సాగర్ మాట్లాడుతూ వేసవి కాలంలో చెరువుల్లో నీటి సాంద్రత తగ్గి వాటికి తగినంత ఆక్సిజన్ అందక బయటికి వస్తాయని తెలిపారు. పశువులు, గొర్రెల కాపరులు చెరువుకు నీటిని తాపేందుకు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ యుగంధర్ రెడ్డి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరేష్ కుమార్, విజయ్ రాజు, మత్స్యకారులు వెంకటన్న రమేష్ దర్శన్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ మహిళలకు రంజాన్ కానుకల అందజేత





### -తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిరుల్ కుమార్ యాదవ్

**మీర్ పేట్ నేటి ఫోకస్ న్యూస్:**

మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ, వార్డు డివిజన్ పాష్ కాలనీలో ముస్లిం మైనారిటీ మహిళలకు గురువారం తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ రంజాన్ కానుకలు అందజేశారు. తమ అధినేత్రి, అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అడుగుజాడల్లో భాగంగా తమ సొంత ఖర్చులతో ముస్లిం మైనారిటీ మహిళలకు నేడు జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని పాష్ కాలనీ మసీదు దగ్గర మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, ఉయ్యాల నవీన్ గౌడ్, సిద్దాల పద్మ అంజయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రజాక్ మరికొందరితో కలిసి వారికి కానుకలు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బొమ్మం బోయిన యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వర్ చారి, దయానంద్ ముదిరాజ్, గీత, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, జమాల్పూర్ సునీత, నిర్మలా రెడ్డి, వీరు రెడ్డి, దండు మహేందర్, మామిడి సుదర్శన్‌రెడ్డి, బలరాం, సత్యం, వెంకటేష్ కురువ, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అలీ, గుమ్మా వలి, గులాం మహమ్మద్, మాహీద్ పాల్గొన్నారు.

## మోటార్ వాహన చట్టానుసరించి వాహనాలు నడపాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజిని

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**




మోటార్ వాహన చట్టాన్ని అనుసరిస్తూ వాహనాలను నడపాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. మైనర్లకు నడపడానికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. మైనర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగిన ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో, విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టాలి








## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.

గురువారం ఐడీఓసీ లో ఐకేపీ, పీఏసీఎస్, మిల్లుల యజమానులు, రవాణా సంస్థలతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్, కూర్చోడానికి కుర్చీలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏదైనా సెంటర్లో మౌలిక సదుపాయాలు లేని పక్షంలో కమిషన్ నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లులకు ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని, రవాణా సంస్థలు సకాలంలో లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఏ గ్రేడ్ వరికి రూ. 2320 , సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు బొనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సన్న రకం ధాన్యం గుర్తించేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తేమ శాతం 14 త్వరగా వచ్చేస్తుందని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని నిర్దేశించిన గోదాములు లేదా మిల్లులకు తరలించాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని దింపుకొని వెంటనే ట్రక్ షీట్ పంపించాలని, ట్రక్ షీట్ ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్ లు, గన్ని బ్యాగులు, తేమ మిషన్లు, ధాన్యం తుర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఏప్రిల్ 1 నుండి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఆ లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. వరి కోతల యంత్రాలు 19-20 మధ్యలో ఆర్.పి.యం ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఐకేపీ, పీఏసీఎస్ సభ్యులు, మిల్లుల యజమానులు , రవాణా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆహార ఉత్పత్తుల్లో భారత దేశం అగ్రభాగాన నిలవనుంది

**-వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.**

**-వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఆహార ఉత్పత్తుల్లో భారతదేశం భవిష్యత్తులో అగ్ర భాగాన నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.గురువారం పెద్దగూడెం శివారులో గల వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించారు. వసతుల విషయములో విద్యార్థినీలు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టవశాత్తు ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయింది దని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేష మైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందన్నారు. విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల రాము,బాగ్యరాజ్,శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత మహిళకు ఇన్సూరెన్స్ చెక్ అందజేత

## -ఎల్ఐసి ఏజెంట్ మందడి చిరంజీవి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బాధిత మహిళకు ఇన్సూరెన్స్ చెక్ అందజేసినట్లు ఎల్ఐసి ఏజెంట్ మందడి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. రంగాపూర్ గ్రామానికి చెందిన మండ్ల కురుమయ్య జనవరిలో మృతి చెందడంతో ఆయన సతీమణికి గురువారం 2 లక్షల 40 వేల విలువగల చెక్ ను ఆమెకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎల్ఐసి బీమా చేయించుకుంటే కుటుంబానికి రక్షణగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

# ఆదివాసి లిబరేషన్ టైగర్స్ విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ రామన్నకు 20వ వర్ధంతి

ములుగు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 27



జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్యార్వంలో ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ ( ఏ.ఎల్.టీ ) వ్యవస్థాపక అధ్యక్షులు కుంజ రాము చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. గురువారం ములుగు జిల్లా కొత్తగూడ మండలంలోని మోకాళ్ళపల్లి గ్రామంలో ఆదివాసుల హక్కులకై అభివృద్ధికై అభ్యున్నతికై నిరంతరం పోరాడి అసువుల బాసిన ఆదివాసి ముద్దుబిడ్డ, దనసరి సీతక్క భర్త విప్లవ యోధుడు కామ్రేడ్ కుంజా రామన్న 20వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కామ్రేడ్ రామన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ..

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య ,విప్లవ గాయకురాలు విమలక్క , గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి,మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్,నియోజకవర్గ యూత్ .కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, మొద్దులగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.